ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 22.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ లో ఈరోజు ప్రారంభమయ్యే జి20 నాయకుల సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు.

2. కొత్త కార్మిక సంస్కరణలు కేవలం సాధారణ మార్పులు మాత్రమే కాదని, దేశంలోని ప్రతి కార్మికుడికి ప్రభుత్వం ఇచ్చే హామీ అని కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు.

3. ఏక్ బారత్, శ్రేష్ఠ భారత్, వికసిత్ భారత్, ఆత్మ నిర్భర భారత్ ను సాదించడమే సర్దార్ పటేల్ కు నిజమైన నివాళి అని కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు.

4. గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న రెండవ, చివరి టెస్ట్ మ్యాచ్ లో మొదటి రోజు మొదటి ఇన్నింగ్ లో దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 121 పరుగులతో ఆడుతోంది.

-----------------------

**MOR PM-G20 SUMMIT**

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ లో ఈరోజు ప్రారంభమయ్యే జి20 నాయకుల సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో ప్రపంచ దక్షిణ దేశాల ఆందోళనలు, సుస్థిర అభివృద్ధి, వాతావరణం కోసం చర్య, ఇంధన

పరివర్తన, ప్రపంచ పాలనలో సంస్కరణలు వంటి మనదేశ కీలక ప్రాధాన్య అంశాలను వివరిస్తారు. ఆఫ్రికా ఖండంలో ఈ సదస్సును నిర్వహించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ సంవత్సరం సమావేశం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. "సంఘీభావం సమానత్వం, స్థిరత్వం" అనే ఇతి వృత్తంతో 2025 సదస్సు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల సదస్సులో పాల్గొనడానికి ప్రధానమంత్రి మోది నిన్న సాయంత్రం జోహన్నెస్‌బర్గ్ చేరుకున్నారు.

**NSD**

**---------------------------**

**PM-SOUTH AFRICA MEETINGS**

కాగా దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో నిన్న జరిగిన G20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌తో చర్చలు జరిపారు. భారత్, ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ద్వైపాక్షిక సంబంధాలలో వచ్చిన గణనీయమైన, వైవిధ్యం పట్ల ఇరువురు నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై ప్రపంచ పోరాటాన్ని బలోపేతం చేయాలని ఇద్దరు నాయకులు పునరుద్ఘాటించారు. భారత్ లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి మృతుల కుటుంబాలకు ఆస్ట్రేలియా ప్రధానమంత్రి తన సంతాపాన్ని తెలిపారు.

దక్షిణాఫ్రికాకు చెందిన బహుళజాతి ఇంటర్నెట్, టెక్నాలజీ కంపెనీ, నాస్పర్స్ చైర్మన్ కూస్ బెక్కర్, CEO ఫాబ్రిసియో బ్లోసితో కూడా ప్రధానమంత్రి సమావేశమయ్యారు. అనంతరం ప్రధానమంత్రి జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాలో ఉన్న భారత సంతతికి చెందిన టెక్ వ్యవస్థాపకులు, ప్రవాస భారతీయులతో సంభాషించారు. భారత్ తో సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**NSD**

**---------------------------**

**UN CHIEF-G20**

కాగా ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి తమ అధికారాన్ని ఉపయోగించాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ జి 20 దేశాలను కోరారు. జి 20 దేశాలు సమస్యలను పరిష్కరించి ప్రపంచాన్ని మరింత శాంతియుత మార్గంలో

నడిపించడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. అవసరమైన చర్యలకు నాయకత్వం వహించడానికి జి 20 సభ్యులు తమ అధికారాన్ని వినియోగించాలని ఈ సదస్సు సందర్భంగా ఆయన అన్నారు. పెరుగుతున్న సైనిక వ్యయం అభివృద్ధి నుండి వనరులను దూరం చేస్తోందని ఆయన అన్నారు. నేడు, ప్రపంచ సంస్థలలో ఆఫ్రికాకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని, ఇది మారాలని గుటెర్రెస్ అన్నారు.

**BYTE - Antonio Guterres**

రుణ భారాలను సులభతరం చేయడానికి, నష్టాలను తగ్గించడానికి కొత్త విధానాలతో ముందుకు రావాలని జి 20 సభ్యులకు గుటెర్రెస్ విజ్ఞప్తి చేశారు.

**NSD**

---------------------------

**LABOUR CODES**

దేశంలో ఉన్న దశాబ్దాల నాటి కార్మిక చట్టాలను సరళీకృతం చేయడానికి క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లను అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ 2020 నిన్నటి నుండి అమల్లోకి వచ్చాయి. ఈ సంస్కరణలు కేవలం సాధారణ మార్పులు మాత్రమే కాదని, దేశంలోని ప్రతి కార్మికుడికి ప్రభుత్వం ఇచ్చే హామీ అని కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు కార్మిక కోడ్‌ల అమలును ప్రశంసించారు.

**NSD**

---------------------------

**GIRISH- LABOUR LAW**

పరిశ్రమలు, కన్సల్టింగ్ సంస్థలు దేశంలో నాలుగు కార్మిక కోడ్‌ల అమలును స్వాగతించాయి. ఈ చర్యను అధికారిక ఉద్యోగ సృష్టిని పెంచే, సామాజిక భద్రతను విస్తరించి క్రమబద్ధీకరించే

మైలురాయిగా అభివర్ణించాయి. భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి గిరీష్ ఆర్య మాట్లాడుతూ.. ఈ నిర్ణయం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కార్మికులకు అనుకూలంగా తీసుకున్న అతిపెద్ద సంస్కరణ అని అన్నారు. ఇది కార్మికులకు సాధికారత కల్పిస్తూ వారి జీవనాన్ని సులభతరం చేస్తుందని ఆయన అన్నారు.

**BYTE - GIRISH- LABOUR LAW**

**NSD**

**--------------------------**

**SHAH-LABOUR CODES**

దేశవ్యాప్తంగా కొత్త కార్మిక చట్టాలు అమలు జరుగుతున్నందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ కార్మికులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన ఈ నియమావళి కార్మిక చట్టాల చరిత్రలో అతిపెద్ద సంస్కరణ అని హోంమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

**--------------------------**

**VP- ANDHRA PRADESH VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుండి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో పర్యటిస్తారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి పాల్గొంటారు. రేపు శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాలకు రాధాకృష్ణన్ హాజరవుతారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదకద్రవ్యాల కొత్త క్యాంపస్‌ను కూడా ఉపరాష్ట్రపతి సందర్శిస్తారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీల స్పెషల్ ఫౌండేషన్ కోర్సుకు హాజరై వారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**NSD**

**--------------------------**

**NADDA-UNITY MARCH**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఈరోజు న్యూఢిల్లీలో ఐక్యతా మార్చ్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏక్ బారత్, శ్రేష్ఠ్ భారత్, వికసిత్ భారత్, ఆత్మ నిర్భర భారత్ ను సాదించడమే సర్దార్ పటేల్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

**BYTE-NADDA**

సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించేందుకు దేశవ్యాప్తంగా వరుస కార్యక్రమాలు నిర్వహించినట్లు నడ్డా చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సర్దార్ పటేల్ జన్మస్థలంలో ఐదు ఊరేగింపులు కలుస్తాయని, అక్కడి నుండి గుజరాత్‌లోని కెవాడియా వైపు 10 రోజుల పాదయాత్ర ప్రారంభమవుతుందని నడ్డా చెప్పారు. యువతను ప్రేరేపించడంలోనే సర్దార్ పటేల్‌కు నిజమైన నివాళి ఉందని మంత్రి అన్నారు.

**NSD**

---------------------------

**IICA-DEFENCE OFFICERS**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్ మెంట్ (DGR) భాగస్వామ్యంతో నిర్వహించిన సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ కింద దాదాపు 90 మంది రక్షణ అధికారులకు కార్పొరేట్ గవర్నెన్స్, స్వతంత్ర డైరెక్టర్‌షిప్‌లో సమగ్ర శిక్షణను అందించారు. రెండు వారాల ఈ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ మూడవ బ్యాచ్ నిన్న గురుగ్రామ్‌లో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా IICA డైరెక్టర్ జనరల్, CEO జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్ మాట్లాడుతూ... ప్రభావవంతమైన స్వతంత్ర డైరెక్టర్‌షిప్‌కు ప్రస్తుత సైనిక బలాలు, అవసరమైన సామర్థ్యాల మధ్య అనుసంధానం ఉండాలని అన్నారు.

**NSD**

---------------------------

**DAY MEN'S CRICKET**

గౌహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న రెండవ, చివరి టెస్ట్  మ్యాచ్ లో మొదటి రోజు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ లో 2 వికెట్ల నష్టానికి 121 పరుగులతో ఆడుతోంది. అంతకుముందు, దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. వికెట్ కీపర్ రిషబ్ పంత్ టీం ఇండియాకు నాయకత్వం వహిస్తున్నారు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మొదటి మ్యాచ్‌లో మెడ గాయం కారణంగా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఆడలేదు. మొదటి టెస్ట్  మ్యాచ్ లో దక్షిణాఫ్రికా భారత్‌ను 30 పరుగుల తేడాతో ఓడించింది.

**NSD**

**---------------------------**

**IMD WEATHER**

పశ్చిమ మధ్యప్రదేశ్‌లో ఈ రోజు చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని కూడా పేర్కొంది. వాయువ్య భారతదేశంలో వారంలో కనిష్ట ఉష్ణోగ్రత క్రమంగా 2-4 డిగ్రీల సెల్సియస్ తగ్గవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**---------------------------**

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 128వ సంచిక.

**NSD**

**---------------------------**

Prime Minister Narendra Modi will participate in the G20 Leaders' Summit at Johannesburg in South Africa beginning today. During the three-day gathering, Mr Modi will participate in all sessions and present India's key priorities, including Global South concerns, sustainable development, climate action, energy transition and reforms in global governance. This year's gathering carries special significance as it is the first time the Summit is being hosted on the African continent. The theme for 2025 is "Solidarity, Equality and Sustainability." Prime Minister Modi arrived in Johannesburg last evening to attend the three day Summit.

**<><><>**

Prime Minister Narendra Modi held talks with his Australian counterpart, Anthony Albanese, on the sidelines of the G20 Summit at Johannesburg in South Africa yesterday.

Both leaders expressed satisfaction at the substantial deepening and diversification of bilateral ties, as India and Australia mark five years of their Comprehensive Strategic Partnership. Both leaders reaffirmed their commitment to strengthening the global fight against terrorism. Australian Prime Minister also extended his condolences to the families on the recent terror attack in India.

Prime Minister Modi also held a meeting with the South African multinational internet and technology company, Naspers' chairman Koos Bekker and CEO Fabricio Bloisi. Later, the Prime Minister interacted with Indian origin tech entrepreneurs and members of the Indian community based in South Africa at Johannesburg and called upon them to deepen their engagement with India.

**<><><>**

The Central government announced the implementation of four new labour codes aimed to simplify and streamline the existing, decades-old labour laws in the country. The Code on Wages, 2019, the Industrial Relations Code, 2020, the Code on Social Security, 2020 and the Occupational Safety, Health and Working Conditions Code, 2020 came into effect from yesterday. In a social media post, Labour and Employment Minister, Dr Mansukh Mandaviya said, these reforms are not just ordinary changes but Government's Guarantee of Dignity for Every Worker in the country. Prime Minister Narendra Modi has hailed the implementation of four labour codes.

**<><><>**

Industry bodies and consulting firms have welcomed the implementation of four labour codes in the country, calling the move a "landmark" that will

boost formal job creation, expand social security net and streamline compliance. The Bharatiya Mazdoor Sangh has lauded the landmark move. The Bhartiya Mazdoor Sangh National Secretary Girish Arya said, the decision is the biggest reform made in favour of workers since Independence. He added that it will empower labourers and make compliance easier.

**[S/B- GIRISH- LABOUR LAW -25 SECS]**

**<><><>**

The India Meteorological Department (IMD) has forecast cold wave conditions over West Madhya Pradesh today. The weather agency also predicted heavy rainfall, thunderstorms and lightning in parts of Andaman and Nicobar Islands, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal today. The IMD added that the minimum temperature over Northwest India will gradually fall by 2-4 degrees Celsius during the week.

Meanwhile, the air quality in Delhi-NCR continues to be in the very poor category.

**BS** **DP-I**

**22.11.2025**

**NADDA-UNITY MARCH**

Union Minister and BJP President JP Nadda flagged off the Sardar@150 Unity March in New Delhi today, commemorating the 150th birth anniversary of Sardar Vallabhbhai Patel. Addressing the event, Mr. Nadda highlighted that a series of events have been organized across the country to honour the legacy of Sardar Patel. Mr. Nadda said that five processions will converge from different regions of the country at Sardar Patel's birthplace. From there, a 10-day padyatra will commence towards Kevadia, Gujarat. He emphasized that the true tribute to Sardar Patel lies in inspiring the youth to lead the nation towards Ek Bharat, Shresth Bharat, Viksit Bharat, Atmanirbhar Bharat.

**BYTE-NADDA**
**(https://x.com/BJP4India/status/1992090901217423679)**

**<><><>**

**Pallavi Parmar/1110**

**BS DP-I 22.11.2025**

**IICA-DEFENCE OFFICERS**

Around 90 defence officers have been equipped with comprehensive knowledge in corporate governance and independent directorship under the certification program conducted by the Indian Institute of Corporate Affairs (IICA) in partnership with the Directorate General Resettlement (DGR). The third batch of this two-week certification program was successfully concluded at Gurugram yesterday.

Addressing the valedictory ceremony, Director General and CEO of IICA, Gyaneshwar Kumar Singh highlighted the strong alignment between existing military strengths and the competencies required for effective independent directorship. He underscored strategic thinking, risk assessment experience, ethical framework, and ability to remain objective.

**<><>PALLAVI/1040 HRS**

**SWATI DP-I I**

**22.11.2025**

**DAY MEN'S CRICKET**

In Men's Cricket, South Africa were ________ for ____ against India on day one in the second and final test at the Barsapara Cricket Stadium in Guwahati when reports last came in. Earlier, South Africa won the toss and opted to bat. Wicketkeeper-batter Rishabh Pant is leading Team India, with regular skipper Shubman Gill missing out due to a neck injury sustained in the first game of the two match series at Eden Gardens in Kolkata. South Africa had defeated India by 30 runs in the first Test. The

hosts will be looking to bounce back to level the two-match series.

<><><>

**SANYUKTA/NET/0944 HRS**

**SWATI** **MP-II** **22.11.2025**

**UN CHIEF-G20**

United Nations Secretary-General Antonio Guterres has urged the G20 nations to use power to ease global suffering. He said, the G20 nations hold enormous potential to ease suffering and set the world on a more peaceful course. Mr Guterres made the remarks during a media briefing after arriving in Johannesburg to participate in the G20 Leaders' Summit. The UN Chief said, during the Summit, he would call on G20 members to use their leverage to lead the required action needed. He added that rising military spending is drawing resources away from development. He said, today, Africa remains under-represented across global institutions and this must change. Mr Guterres also made a plea for G20 members to ease debt burdens with new instruments to reduce borrowing costs and risks. <><><>

**SANYUKTA/PTI/0725 HRS**